కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

వరంగల్, డిసెంబర్ 21 : వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఎంజీఎం హాస్పిటల్ కూడలిలో ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు రాస్తారోకో చేశారు. శనివారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదానాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఏఎన్ఎంలు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ గడిచిన 25ఏళ్లుగా చట్టబద్ధత లేకుండా, కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకున్న ప్రభుత్వం ఇప్పటికైనా తమను పట్టించుకోవాలన్నారు. సమస్య పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడంతో రోడ్డు పైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలోనే రాత పరీక్ష రాసి మెరిట్ ప్రాతిపదికన రూల్స్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పద్ధతిలో నియామకమైన వారికి మళ్లీ డిసెంబర్ 29న రాత పరీక్ష తప్పనిసరి పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నదని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచన చేసి రాత పరీక్షను రద్దు చేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర కమిటీ సమావేశంలో నిరవధిక సమ్మె తేదీని ప్రకటిస్తామన్నారు. ఏఎన్ఎంలు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తెలంగాణ వైద్య, ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు నర్మద, సరోజ, చంద్రకళ, ప్రభావతి, సాంబలక్ష్మి, మంజుల, పుష్పలత, విజయ, కవిత, భాగ్యలక్ష్మి, అనిత, రోజీ పాల్గొన్నారు.

ఎంజీఎం దవాఖాన కూడలిలో ఏఎన్ఎంల మానవహారం

2న కేడీసీలో అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కాలేజీ డిగ్రీ, పీజీ (అటానమస్)లో మైక్రో బయాలజీ-1, కంప్యూటర్ అప్లికేషన్/సైన్స్-1 అతిథి అధ్యాపకుల పోస్టులకు జనవరి 2న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. యూజీసీ నిబంధనల ప్రకారం నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలతోపాటు సంబంధిత పీజీలో 55శాతం మార్కులు లేదా తత్సమాన గ్రేడ్లు ఉన్న వారు 31న సాయంత్రం 5 గంటల వరకు కాలేజీలో దరఖాస్తు చేసుకోవాలని, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మడికొండ, డిసెంబర్ 21 : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యా య ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) 6వ విద్యా వైజ్ఞానిక మహాసభ పోస్టర్‌ను కాజీపేట ఎంఈవో మనోజ్ కుమార్, టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి ఎంఈవో కార్యాలయం వద్ద శనివారం ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు చుంచుకాల లింగారావు, సదానందం మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 30 వరకు నల్గొండలో జరిగే విద్య, వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28వ తేదీన ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కే నాగేశ్వర్, సంపాదకుడు డాక్టర్ శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ హాజరై వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారని తెలిపారు. సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మూడురోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్ పోటీలు శనివారం ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 18 బాలబాలికల జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయని జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ధ్యానంతో ఏకాగ్రత పెంపొందుతుంది

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

వడ్డేపల్లి చెరువు బండ్‌పై ధ్యానం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

సుబేదారి : మాట్లాడుతున్న మెడిటేషన్ ట్రైనర్

కాజీపేట, డిసెంబర్ 21 : ధ్యానం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెంపొందుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట పట్టణం 61వ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి బండ్‌పై శనివారం ఉదయం వరల్డ్ మెడిటేషన్ డే నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఆర్ట్ ఆఫ్ లివింగ్ బృందంతో కలిసి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు ధ్యానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ధ్యానాన్ని ఒక భాగం చేసుకోవాలన్నారు. భారతదేశం యోగ, ధ్యాన ప్రక్రియకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. వరల్డ్ మెడిటేషన్ డే నిర్వహిస్తున్న నిర్వాహకులకు శుభాకాక్షలు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మెడిటేషన్ గురువులు సంజయ్, భవానీ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి రాజేశ్వర్, కైలాస్ అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, సాగర్, సారంగపాణి, సంజీవరెడ్డి, తిరుపతి, కొండ్ర శంకర్, స్వరూప్ రాణి పాల్గొన్నారు.

సీపీ ఆఫీస్‌లో ధ్యాన దినోత్సవం

సుబేదారి : హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవం జరుపుకున్నారు. మెడిటేషన్ ట్రైనర్ సునీత పోలీసు సిబ్బందికి మెడిటేషన్ చేయించారు. ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి ఎన్నికైన సభ్యులు

టీజీవో రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి జిల్లాకు చాన్స్

హనుమకొండ, డిసెంబర్ 21 : టీజీవో రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు అవకాశం దక్కింది. శనివారం హైదరాబాద్‌లోని నాంపల్లిలోని టీజీవో భవన్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాకు చెందిన నలుగురు గెజిటెడ్ అధికారులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన డిప్యూటీ ఈఈ కిరణ్ కుమార్ గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీగా ఇంటర్మీడియెట్ విద్య ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్, ఆఫీస్ సెక్రటరీగా ఐఅండ్‌పీఆర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కిరణ్మయి, కల్చరల్ సెక్రటరీగా మెడికల్ అండ్ హెల్త్ శాఖకు చెందిన కోల రాజేశ్ కుమార్‌గౌడ్ ఉన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు టీజీవో సంఘం బలోపేతానికి కృషిచేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు సూచించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు టీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణికుమార్, ఈగ వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. కాగా, తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్‌రావుకు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

పరకాల, డిసెంబర్ 21 : రాజ్యాంగం ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు, చట్టాలు కల్పించిందని, వాటిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శాలిని లింగం అన్నారు. పట్టణంలోని ఎఫ్‌జే గార్డెన్‌లో ప్రజలకు సివిల్, కిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు చట్టాలను లోబడి ఉండాలని, అతిక్రమిస్తే శిక్షలు పడడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండేల భద్రయ్య, ఏజీపీ లక్కం శంకర్, సీఐ కాంత్రి కుమార్, బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్స జనార్దన్, న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి, విజయపాల్‌రెడ్డి, మేరుగు శ్రీనివాస్, ఒంటేరు రాజమౌళి, చంద్రమౌళి, కూకట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న శాలిని లింగం

ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం

ఆగ్రహం వ్యక్తం చేసిన డీఎంహెచ్‌వో

టీకా వేసే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

శాయంపేట, డిసెంబర్ 21 : మండలంలోని నేరేడుపల్లి ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం వేసి ఉండడంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పలు గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లను డీఎంహెచ్‌వో తనిఖీ నిర్వహించారు. నేరేడుపల్లి ఆరోగ్యం కేంద్రానికి తాళం వేసి ఉండడంతో వైద్యాధికారితో మాట్లాడగా, ఇక్కడి రెండో ఏఎన్ఎం ధర్నాలో ఉన్నట్లు తెలిపారు. మరోసారి తాళం వేసి ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొప్పుల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను తనిఖీ చేశారు. పిల్లలకు టీకాలు వేయడాన్ని పరిశీలించారు. డాక్టర్ శశికుమార్ ఉప కేంద్ర భవనం ప్రహరీకి గేట్ లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని డీఎంహెచ్‌వో వివరించారు. కాట్రపల్లిలో నిర్మాణ దశలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నిధులు లేకపోవడంతో పనులు పూర్తి చేయలేదని చెప్పడంతో కలెక్టర్‌కు వివరిస్తానన్నారు. రాజుపల్లిలో వ్యాధి నిరోధకాల టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ కొప్పుల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో హైపర్ టెన్షన్ 156 మంది, డయాబెటిస్ 57, క్యాన్సర్ ముగ్గురు వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ నెలలో ఈడీడీ లిస్ట్‌లో నాలుగు ప్రసవాలు జరిగాయని, ఏడుగురికి టీకాలు ఇచ్చామన్నారు. కాట్రపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో బీపీ 126 మంది, డయాబెటిస్ 46 వ్యాధిగ్రస్తులకు వైద్యం అందిస్తున్నామన్నారు. పాముకాటు, కుక్కకాటు, టెటానస్ వంటి వ్యాక్సిన్లను భద్రపరచడానికి రిఫ్రిజిరేటర్లను కొనుగోలు చేయాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్ సీతారాం ఉన్నారు.

ఉత్సాహంగా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21: సీఎం కప్‌లో భాగంగా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. శనివారం హనుమకొండలోని జేఎన్ఎస్‌లోని హ్యాండ్‌బాల్ కోర్టులో ఈ పోటీలు నిర్వహించారు. 6 జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ తెలిపారు. ఈ నెల 27న జేఎన్ఎస్ హ్యాండ్‌బాల్ కోర్టులో రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పక్కా సమాచారం సేకరించాలి

పరకాల, డిసెంబర్ 21 : ఇందిరమ్మ ఇంటి సర్వేలో దరఖాస్తుదారుల సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో సేకరించాలని అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సర్వే సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు సేకరించాలన్నారు. సేకరించిన వివరాలను తప్పులకు తావివ్వకుండా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ శైలజ పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఇద్దరి అరెస్టు

భీమదేవరపల్లి, డిసెంబర్ 21 : పోక్సో కేసులో ఇద్దరిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ముల్కనూరు ఎస్సై నండ్రు సాయిబాబు తెలిపారు. బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక రాజ్‌కుమార్, గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన రేసు అనిల్ బాలికను వేధించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తుల పట్టివేత

భీమదేవరపల్లి, డిసెంబర్ 21 : నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకుని, వాటిని సరఫరా చేస్తున్న అర్వపల్లి సతీశ్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు ముల్కనూరు ఎస్సై నండ్రు సాయిబాబు తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన అర్వపల్లి సతీశ్ భీమదేవరపల్లి మండలం కొత్తకొండ, గట్లనర్సింగాపూర్, ముల్కనూరులోని కిరాణా షాపులకు పొగాకు ఉత్పత్తులు సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడిని పట్టుకోగా రూ.35వేల విలువైన పొగాకు ఉత్పత్తులు లభ్యమైనట్లు వెల్లడించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

దామెర : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

దామెర, డిసెంబర్ 21 : మండల కేంద్రంలో కేంద్రమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను మాల మహానాడు నాయకులు శనివారం దహనం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు దండు రాజు, ఉపాధ్యక్షులు కూనమల్ల రవీందర్, సూద మల్ల మహేందర్, గడ్డం కార్తీక్, అసోద భిక్షపతి, వర్కూటి ఐలయ్య పాల్గొన్నారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

కాజీపేట: అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకుడు పనునూరి మనోహర్ డిమాండ్ చేశారు. కాజీపేట పట్టణం డీజిల్ కాలనీ చౌరస్తాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ అగ్రవర్ణ పేదలు అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. యాదగిరి, మల్లేశ్, మాధవరెడ్డి, లింగాల ఇమ్మాన్యుయేల్, బొడ్డు దేవయ్య, సమోదర్, కొండ్ర తిరుపతి, రామగిరి శ్రీనివాస్, బొబ్బిలి రవి పాల్గొన్నారు.

అర్హులకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇవ్వాలి

ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

హనుమకొండ, డిసెంబర్ 21 : కాజీపేట మండలంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పట్టాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ తీశారు. ఆయన మాట్లాడుతూ కాజీపేట మండలంలోని వార్డులు, గ్రామాల్లో సర్వేలు చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. నాయకులు చుక్కయ్య, బొట్ల చక్రపాణి, జంపాల రమేశ్, తొట్టె మల్లేశం, సంటి రవి, కలకోటి విమల పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా, నగర సమగ్రాభివృద్ధిపై మేధావుల సదస్సు

హనుమకొండ, డిసెంబర్ 21: ఉమ్మడి వరంగల్ జిల్లా, వరంగల్ నగర సమగ్రాభివృద్ధిపై నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో శనివారం ఫోరం ఫర్ బెటర్ ఉమ్మడి జిల్లా మేధావుల సద స్సు జరిగింది. అధ్యక్షత వహించిన ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ వరంగల్ నగరం, ఉమ్మడి జిల్లా అభివృద్ధి పరిస్థితిపై గణాంకాలతో వివరించారు. నగర అభివృద్ధిపై డాక్యుమెంట్ విడుదల చేశారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధికి అన్ని అనుకూలతలు ఉన్నాయని, నగరా న్ని జీవన యోగ్యంగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఉపాధి కల్పన కేంద్రంగా, ఆర్థిక చోదక శక్తిగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకతను సుధాకర్ వివరించారు. ఉమ్మడి జిల్లా, నగర అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా సమష్టిగా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ పిలుపునిచ్చారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లా ఏర్పాటు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ముద్దసాని సహోదర్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగరమంతా ఒకే జిల్లాలో ఉండాలని, శతాబ్దాల వారసత్వ చిహ్నాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ సదానందం పేర్కొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు వరంగల్ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి, విద్య, వైద్యం, నైపుణ్య మానవ వనరులకు హనుమకొండ ప్రాంతం నిలయమని, ఈ రెండు ప్రాంతాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యమని మాజీ మేయర్ రాజేశ్వరరావు అభిప్రాయపడ్డారు. వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా చేయాలని, నగర మాస్టర్ ప్లాన్‌పై పౌరులకు అవగాహన కల్పించాలని, భూగర్భ డ్రైనేజీ, మామునూరు ఎయిర్‌పోర్ట్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సమావేశం తీర్మానించింది. నాలుగు దశాబ్దాలుగా ఆజంజాహీ మిల్లు భూములు దురాక్రమణకు గురవుతున్నాయని, భూముల వాస్తవ విస్తీర్ణం, ఆక్రమణలను నిగ్గు తేల్చడానికి విశ్రాంత న్యాయమూర్తితో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. సమావేశంలో దాసరి కృష్ణారెడ్డి, ప్రొఫెసర్లు విజయబాబు, రామిరెడ్డి, సారంగపాణి, బాబురావు, పురుషోత్తం, సోమ రామమూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పుల్లూరి సుధాకర్

ఎస్వీఎస్‌లో ముగిసిన టెక్ క్వెస్ట్-24 వేడుకలు

జ్యోతి వెలిగిస్తున్న టెక్ వే కంపెనీ చైర్మన్ దామోదర్‌రావు, చైర్మన్ తిరుమల్‌రావు

హసన్‌పర్తి, డిసెంబర్ 21 : టెక్నాలజీ రంగంలో 2047 నాటికి మన దేశం ప్రపంచంలోనే ముందు వరుసలో ఉంటుందని టెక్ వే ఎంఎన్‌సీ చైర్మన్ దామోదర్‌రావు అన్నారు. భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో టెక్ క్వెస్ట్-24 ముగింపు వేడుకలను దామోదర్‌రావు, ఎస్వీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సివిల్, మెకానిక్, ఎలాక్ట్రానిక్ వంటి రంగాల్లో పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. తిరుమల్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరవచ్చన్నారు. ఎస్వీఎస్‌లో చదివిన విద్యార్థులు మంచి ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని, శనివారం కళాశాలకు 22 మల్టీనేషనల్ కంపెనీ ప్రతినిధులు వచ్చారన్నారు. కళాశాలలో క్రికెట్ పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ఫ్యాషన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల వైస్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి సువర్ణ, సెక్రటరీ ఎర్రబెల్లి అనూప్, వివిధ కంపెనీల ప్రతినిధులు ఆదిత్య, రిషిత, డాక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

వరంగల్ పీజీఎం ఆఫీసులో బీఎస్ఎన్ఎల్ విజిలెన్స్ బృందం విచారణ

హనుమకొండ, డిసెంబర్ 21 : కరీంనగర్ బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో 2023లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై వరంగల్‌లోని పీజీఎం ఆఫీసులో బీఎస్ఎన్ఎల్ విజిలెన్స్ బృందం శుక్రవారం విచారణ చేపట్టినట్లు సమాచారం. ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రీజినల్ ఆఫీసుగా వరంగల్ బీఎస్ఎన్ఎల్ ఆఫీసు పనిచేస్తున్నది. ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాద ఘటనపై ఈనెల 18న కరీంనగర్‌లో, 20న వరంగల్‌లో విజిలెన్స్ బృందం విచారించినట్లు విశ్వసనీయ సమాచారం. ఫైళ్లు పరిశీలించి, కొన్ని తమ వెంట తీసుకెళ్లినట్లు తెలిసింది.

ఘనంగా శివానీ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ డే

నృత్యం చేస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి, డిసెంబర్ 21 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని శివానీ జూనియర్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి అన్నారు. చింతగట్టు క్యాంపులోని ఎంటీఆర్ గార్డెన్‌లో శివానీ మహిళా కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సినీ మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీ పట్నాయక్ హాజరయ్యారు. కరస్పాండెంట్ స్వామి మాట్లాడుతూ ప్రస్తుత ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రగతి పథంలో ముందుకుపోవాలన్నారు. కళాశాల డైరెక్టర్లు జీ సుందర్‌రెడ్డి, వీ చంద్రమోహన్, టీ రాజ్‌కుమార్, ఎన్ రమేశ్, ఏ మురళీధర్, ఎస్ సంతోష్‌రెడ్డి, వీ సురేశ్ పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

50 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు

కలుసుకున్న 1976 పదో తరగతి బ్యాచ్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : హనుమకొండలోని సెయింట్‌పాల్స్ స్కూల్‌లో 1976లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరిగింది. 50 సంవత్సరాల తర్వాత కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో నలుబోల విజయకుమార్, రాజ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, సీఎంఆర్ కృష్ణ, కన్నయ్యలాల్, అనిరుధ్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా

ఆత్మకూరు: సాంబయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా

ఆత్మకూరు/దామెర, డిసెంబర్ 21 : బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం కొత్తగట్టుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నిమ్మల సాంబయ్య ఇటీవల మృతిచెందగా, శనివారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దామెర మండలం ల్యాదెళ్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కన్నెబోయిన రమేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. వెంకన్న, కృపాకర్‌రెడ్డి, జాకీర్‌అలీ, కృష్ణమూర్తి, శంకర్, శరత్, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమలాపూర్, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని పరకాల – హుజూరాబాద్ రహదారిపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. మాట్ల వెంకటేశ్వర్లు, ఎండీ దుర్వేశ్, రాజ్‌కుమార్, పుల్ల శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జీవనంలో గణితశాస్త్రానిది ప్రధాన భూమిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : రోజువారీ జీవనంలో గణితశాస్త్రం ప్రధాన భూమిక పోషిస్తుందని కేయూ వైస్ చాన్స్‌లర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో శ్రీనివాస రామానుజం 137వ జయంతి నిర్వహించారు. వీసీ రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఆవిష్కరణలకు గణితం మూలమన్నారు. నిట్ గణితశాస్త్ర విభాగ సహ ఆచార్యులు సత్యనారాయణ 'డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, అప్లికేషన్స్' అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు. అధ్యాపకులు తిరుమలాదేవి, రాజ్‌కుమార్, సౌజన్య పాల్గొన్నారు.

వ్యక్తిపై కుక్కల దాడి.. తీవ్రగాయాలు

శాయంపేట, డిసెంబర్ 21 : కుక్కలు రోడ్డుపై వెళ్తున్న వారి వెంటబడి దాడులు చేస్తున్నాయి. శనివారం శాయంపేటలోని గుడి వీధిలో కమ్మరి పనిచేసుకుంటున్న ఉప్పునూతుల దేవేందర్ ఉదయం వాకింగ్‌కు వెళ్లాడు. తిరిగి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా, చేనేత సహకార సంఘం వద్ద కుక్కల గుంపు అతడిపైకి ఎగబడినట్లు చెప్పారు. స్థానికులు కుక్కలను కొట్టడంతో గాయాలతో బయటపడినట్లు చెప్పారు. కొన్ని నెలల వ్యవధిలోనే శాయంపేటలో కుక్కల దాడిలో 20 మందికిపైగా గాయపడినట్లు బాధితులు చెప్పారు. కాగా, గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు.

గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి

వరంగల్, డిసెంబర్ 21 : లక్ష్యాలను గడువులోగా పూర్తిచేయాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా కార్యాలయంలో ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సుమారు 70వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో ఇప్పటివరకు 12వేలు మాత్రమే పరిశీలించామన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాల నుంచి సహకరించకపోవడం వల్లే ఆలస్యమవుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సిటీప్లానర్‌ను ఆదేశించారు. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఇన్‌చార్జి సీపీ రవీందర్, ఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, మహేందర్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు. బల్దియా కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు.

నిట్‌లో జియాన్ కోర్సు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : నిట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో 'మ్యాథమెటికల్ ఫౌండేషన్స్ ఫర్ అర్రే సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్'పై జియాన్ కోర్సును ప్రారంభించారు. నిట్ ప్రొఫెసర్ రామారావు, ప్రొఫెసర్ ఇజ్రాయెల్ కోహెన్ ఉపన్యసించారు.